తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
సంపుటి : 01
సంచిక : 42
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
బుధవారం, 23-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## ఇస్రో చారిత్రాక ఘట్టానికి గంటల సమయం
# ప్రపంచమంతా ఎదురుచూపులు




**జయభేరి, శ్రీహరికోట, ఆగస్టు 22 :**
మరికొన్ని గంటల్లో ఇస్రో చరిత్ర పుటల్లోకి ఎక్కనుంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన మొదటి దేశంగా నిలిచేందుకు సిద్ధమైంది. బుధవారం ఉదయం 6.04 గంటలకు చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్3 విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా తీర్చిదిద్దిన విక్రమ్ ల్యాండర్ ప్రణాళికాబద్ధంగా ల్యాండ్ అయ్యేందుకు సిద్ధంగా ఉంది. విక్రమ్ ల్యాండర్ సజావుగా దిగితే.. చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన మొదటి దేశంగా భారత్ నిలుస్తుంది. అయితే ఇక్కడితో పని అయిపోలేదు.చంద్రయాన్3 మిషన్ షెడ్యూల్ ప్రకారం సాఫీగా సాగుతోందని ఇస్రో ప్రకటించింది. సిస్టమ్స్ అన్నీ తనిఖీ చేపట్టామని అన్నీ నార్మల్‌గా వర్క్ చేస్తున్నట్టు పేర్కొంది. విక్రమ్ ల్యాండర్ ల్యాండింగ్ ప్రక్రియను ఆగస్టు 23 సాయంత్రం ఐదు గంటల ఇరవై నిమిషాల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయబోతున్నట్టుఇస్రో ప్రకటించింది. రెండు రోజుల క్రితం చంద్రునికి దాదాపు 70 కి.మీ ఎత్తు నుండి తీసిన ఫొటోలను ఇస్రో షేర్ చేసింది. ల్యాండర్ పొజిషన్ డిటెక్షన్ కెమెరా ద్వారా ఈ చిత్రాలను సేకరించారు. LPDC పంపిన మిగతా 2 లో



# లడాఖ్ ప్రాంతంలో ఎత్తైన ఫెన్సింగ్


**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 22 :**
మన సరిహద్దు ప్రాంతాలపై కన్నేసి.. నిరంతరం ఇబ్బంది పెట్టాలని చూసే డ్రాగన్ కంట్రీ కంత్రీ ఆలోచనలకు చెక్ పెట్టేదిశగా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా చైనా సరిహద్దులో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రహదారి నిర్మాణాన్ని భారత్ ప్రారంభించింది. 19400 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్న ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత మనదేశం తన రికార్డును తానే బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ ను సృష్టిస్తుంది. ఇక్కడ ఫైటర్ జెట్ బేస్ కూడా నిర్మించబడుతుంది. తద్వారా చైనా విషయంలో ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే.. ఈ రహదారిని ఉపయోగించి.. తగిన సమాధానం చెప్పవచ్చు.ఇప్పటి వరకు ప్రపంచంలోనే ఎత్తైన రహదారి కూడా మన దేశంలోనే ఉంది. ఈ రహదారి ఉమ్లింగ్ లాలో ఉంది. దీనిని 19024 అడుగుల ఎత్తులో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించింది. ఆర్మీ వాహనాల రాకపోకలకు ప్రత్యేకంగా ఈ రహదారిని సిద్ధం చేశారు. ఈ రహదారిని BRO మహిళా అధికారి వైశాలి ఎస్ హివాసే అధ్యర్యంలో ఆల్‌వుమెన్ BRO బృందం నిర్మించారు. ఈ రహదారి పేరు అత్యంత ఎత్తైన రహదారిగా గిన్నిస్ బుక్‌లో కూడా నమోదైంది. ఇప్పుడు 19400 అడుగుల ఎత్తులో నిర్మించిన లికారుమిగ్ లాపుక్చే రహదారి దాని రికార్డును బద్దలు కొట్టనుంది.లడఖ్‌లోని డెమ్‌చోక్ సెక్టార్‌లో కొత్త రహదారిని నిర్మిస్తున్నారు. ఆల్‌వుమెన్ BRO బృందం ఆధ్వర్యంలో ఈ రహదారి నిర్మాణం జరుగుతోంది. లిక్రుమిగ్ లాపుక్చే అని పిలువబడే ఈ రహదారి వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. ఇది 19400 అడుగుల ఎత్తులో ఉన్న ప్రదేశం గుండా వెళుతుంది. ఇది అందుబాటులోకి వస్తే.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రహదారి అవుతుంది. ఈ రహదారి చైనా సరిహద్దులోని వాస్తవ నియంత్రణ రేఖకు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉండడం కూడా దీని వ్యూహాత్మక ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. బిఆర్ఓ మహిళా విభాగం ఈ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించింది. కల్నల్ పొనుంగ్ డోమింగ్ ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. కల్నల్ డోమింగ్‌తో పాటు ఇతర మహిళా అధికారులు కూడా ఈ రహదారి పనుల్లో ఉత్సాహంగా నిమగ్నమై ఉన్నారు.

## అత్యాచార మహిళ గర్భం.. ప్రమాదకరం



2 లో

# కేసీఆర్ లెక్క ఏంటీ..




2 లో

# దానికి లక్కేంటి

కేసీఆర్ ఏం చేసినా ఓ లెక్కుంటుంది. ఆయనకు లక్కు కూడా ఉంటుంది అంటుంటారు అందరూ.. ఆయనకు లెక్కే కాదు.. లెక్కలేనితనం కూడా ఎక్కువే అంటారు కొందరు. ఎవరేమనుకున్నా.. కేసీఆర్ మాత్రం ఆయన అనుకున్నదే చేస్తారు. మరిప్పుడేం చేశారంటే.. ఎన్నికలకు మూడునెలల ముందుగానే అభ్యర్థులను ప్రకటించారు. అంతే కాదు అందరికీ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. అదేంటంటే.. ఈసారి ఆయన రెండు చోట్ల నుంచి పోటీ చేస్తున్నారు. యుద్ధంలో మొదటి అడుగుకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఫస్ట్ మూవర్స్ అడ్వాంటేజ్ అంటుంటారు దాన్ని. తెలంగాణ ఎన్నికల కురుక్షేత్రంలో మొదటి అడుగు వేసేశారు కేసీఆర్. 2018 ఎన్నికల స్ట్రాటజీనే యాజ్ ఇట్ ఈజ్ గా అమలు చేస్తున్నారు. అప్పుడు మొదటి విడత 105 స్థానాలకు టికెట్లు ఇస్తే.. ఈ సారి ఏకంగా 115 సీట్లు అనౌన్స్ చేశారు. కేసీఆర్ ముందు చెప్పినట్లుగా దాదాపుగా సిట్టింగులకే సీట్లు వచ్చాయి. 7 స్థానాల్లో మాత్రమే సిట్టింగులకు సీట్లు దక్కలేదు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వాళ్లలో ఒకరికి మినహా అందరికీ సీట్లు దక్కాయి. ముందుగానే అభ్యర్థులను ప్రకటించడం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. ఎందుకంటే కిందటి ఎన్నికల్లో కూడా ఆయన ఇలాగే చేశారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లోనూ అభ్యర్థులను ముందే ప్రకటిస్తామని చెప్పారు. దీని కంటే ఎక్కువ ఆశ్చర్యం కలిగించిన విషయం మాత్రం కేసీఆర్ ఎందుకు రెండు చోట్ల పోటీ చేస్తున్నారు అన్నదే.

# యోగికి పాదాభివందనం తప్పేంటి



**జయభేరి, చెన్నై, ఆగస్టు 22 :**
కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ తాజాగా 'జైలర్' సినిమాతో భారీ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. అయితే జైలర్ రిలీజ్ కి ముందు రజనీకాంత్ హిమాలయాలకు వెళ్లారు. ఆధ్యాత్మిక చింతనలో గడుపుతున్న ఆయన ఈమధ్య యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను కలిశారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్ యోగి ఆదిత్య నాథ్ ని చూడగానే వెంటనే ఆయన కాళ్లు మొక్కారు. దీంతో ఇది కాస్త వివాదాస్పదంగా మారింది.లక్నోలో సీఎం ఆదిత్యనాథ్ ఇంటి ముందు రజనీకాంత్ కారు దిగిన వెంటనే తనకు స్వాగతం పలకడానికి వచ్చిన యోగి ఆదిత్యనాథ్ కాళ్ళను తాకడానికి వంగడం, వెంటనే యోగి ఆదిత్యనాథ్ సైతం రజనీకాంత్ ని ఇలాంటివి వద్దని చెప్పేలోపే ఆయన పాదాలకు నమస్కారం చేయడం క్షణాల్లో జరిగిపోయింది. దీంతో అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియా అంతటా ఓ రేంజ్ లో వైరల్ అయ్యాయి. అంతే అప్పటినుంచి రజనీకాంత్ పై మిగతా 2 లో

## కిషన్ రెడ్డి వర్సెస్ కవిత

2 లో





3 లో

## అడవి బిడ్డలకు పెద్దన్న కల్లెం శ్రీనివాస్ రెడ్డి

## ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్‌అర్ కు శుభాకాంక్షలు

3 లో



ప్రభాత జయభేరి jayabheridaily.com

▸▸ మొదటిపేజీ తరువాయి

## ప్రపంచమంతా ఎదురుచూపులు

చిత్రాలు ల్యాండర్ మాడ్యూల్‌ను ఆన్‌బోర్డ్ మూన్ రిఫరెన్స్ మ్యాప్‌తో సరిపోల్చడం ద్వారా దాని గమనాన్ని తెలుసుకోవచ్చని పేర్కొంది. విక్రమ్ ల్యాండిగ్ అనేది చంద్రయాన్3 ప్రయోగంలో సగం మాత్రమే. మరో సగం.. ల్యాండర్ దిగిన తర్వాత ప్రారంభం అవుతుంది. అయితే సాఫ్ట్ ల్యాండింగే ఈ ప్రయోగంలో అత్యంత కీలకమైనది. ఎందుకంటే ఈ దశలోనే చంద్రయాన్2 విఫలమైంది. మరి చంద్రయాన్3 లో భాగంగా చంద్రుడిపైకి చేరిన విక్రమ్ ల్యాండర్ అద్భుతాలు చేస్తుందని ఇస్రో అంచనా వేస్తోంది. ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై ఒక రోజు తనకు నిర్దేశించిన కార్యకలాపాలు సాగించనుంది. చంద్రుడిపై ఒక రోజు అంటే భూమిపై 14 రోజులకు సమానం. ప్రజ్ఞాన్ రోవర్ లోని ఐదు మాడ్యుల్స్ నుంచి వచ్చే టన్నుల కొద్దీ డేటాను విశ్లేషించడం ఇక్కడ భారతీయ శాస్త్రవేత్తల పని. విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన సుమారు 4 గంటల తర్వాత ల్యాండర్ కు ఒక వైపు ఉన్న ప్యానెల్ ఓపెన్ అవుతుంది. ఆ తర్వాత ఓ ర్యాంప్ వస్తుంది. ఈ ర్యాంప్ పై నుంచి 6 చక్రాలు ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపైకి దిగుతుంది. జాతీయ త్రివర్ణ పతాకం, చక్రాలకు ఇస్రో లోగోతో ప్రజ్ఞాన్ రోవర్ దిగుతుంది. సెకనుకు ఒక సెంటీమీటర్ వేగంతో రోవర్ కదులుతూ చంద్రుని పరిసరాలను స్కాన్ చేస్తూ ఆ డేటాను ల్యాండర్ కు పంపిస్తుంది. పేలోడ్స్ కాన్ఫిగర్ చేసిన టూల్స్ ఆ డేటాను గ్రహిస్తాయి. మూడు పేలోడ్స్ విక్రమ్ ల్యాండర్ ఉపరితల ప్లాస్మా (అయాన్లు, ఎలక్ట్రాన్ లు) సాంద్రతను కొలుస్తుంది. చంద్రుడి ఉపరితలం ఉష్ణలక్షణాల కొలతలను నిర్వహిస్తుంది. ల్యాండింగ్ సైట్ చుట్టూ భూ స్వభావాన్ని అంచనా వేస్తుంది. లూనార్ క్రస్ట్, మాంటిల్ నిర్మాణాలను పరిశీలిస్తుంది. సౌరశక్తితో నడిచే ల్యాండర్, రోవర్ చంద్రుని పరిసరాలనను అధ్యయనం చేయడానికి సుమారు 2 వారాల సమయం పడుతుంది. రోవర్ కేవలం ల్యాండర్ తో మాత్రమే కమ్యూనికేట్ చేస్తుంది. ల్యాండర్ భూమిపై ఉన్న శాస్త్రవేత్తల తో కనెక్షన్ కలిగి ఉంటుంది. చంద్రయాన్2 ఆర్బిటర్ ను కంటింజెన్సీ కమ్యూనికేషన్ రిలేగా కూడా ఉపయోగించవచ్చని ఇస్రో తెలిపింది.సోమవారం, చంద్రయాన్2 ఆర్బిటర్ ల్యాండర్ మాడ్యూల్ తో కమ్యూనికేషన్ ను ఏర్పాటు చేసింది. 14 రోజుల్లో రోవర్ ఎంత దూరం ప్రయాణిస్తుంది అనేది చెప్పలేమని ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపారు. రోవర్ ప్రయాణం వివిధ అంశాలపై(కాలుక్యులేషన్స్) ఆధారపడి ఉంటుందన్నారు. దక్షిణ ధ్రువంలో రాత్రి ఉష్ణోగ్రత ఏకంగా మైనస్ 238 డిగ్రీల సెల్సియస్ కు పడిపోతుంది. ల్యాండర్, రోవర్ రెండో రోజు కూడా పని చేయాలంటే.. ఈ గడ్డకట్టే అత్యంత చలి ఉష్ణోగ్రతను తట్టుకోవాలి. ల్యాండర్, రోవర్ రెండూ చంద్రుడిపై రెండో రోజు కూడా పని చేసే అవకాశం ఉందని ఇస్రో చైర్మన్ తెలిపారు.

## యోగికి పాదాభివందనం తప్పేంటి

విపరీతమైన ట్రోలింగ్ జరిగింది.తనకంటే వయసులో చిన్నవాడైన సీఎం యోగి కాళ్ళను రజనీకాంత్ మొక్కడం ఏంటని సోషల్ మీడియాలో ట్రోలర్స్ నానా హంగామా చేశారు. మరోవైపు రజనీకాంత్ చేసిన ఈ పని ఆయన అభిమానులకు కూడా ఆగ్రహం తెప్పించింది. వయసులో పెద్ద, అలాగే ఒక సూపర్ స్టార్ అయి ఉండి ఒక రాజకీయ నాయకుడు, పైగా వయసులో తనకంటే 20 ఏళ్లు చిన్నవాడి కాళ్ళు మొక్కడాన్ని ఫ్యాన్స్ ఏమాత్రం జీర్ణించుకోలేకపోయారు. మరోవైపు రాజకీయ పరంగా కూడా దీనిపై ఎన్నో రకాల విమర్శలను లేవనెత్తారు. ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు ఈ విషయంపై రజనీకాంత్ స్పందించనే లేదు.

అయితే తాజాగా తన ఆధ్యాత్మిక ట్రిప్ ముగించుకొని నేడు చెన్నై ఎయిర్ పోర్ట్ లో రజనీకాంత్ అడుగు పెట్టడమే ఆలస్యం ఇదే ప్రశ్నతో రిపోర్టర్లు తెగ రచ్చ చేశారు. దీంతో రజనీకాంత్ దీనిపై మీడియా ముందు స్పందించారు. "ఎవరైనా నాకంటే చిన్నవారైనా వారు యోగి లేదా స్వామీజీ అయినా వారి కాళ్లపై పడి ఆశీర్వాదం పొందడం నా పద్ధతి" అంటూ తనదైన శైలిలో ఒక్క మాటతో తేల్చేశారు సూపర్ స్టార్. ఇక ఆయన మాటలతో ఆ విమర్శలన్నీ ఒక్కసారిగా పటా పంచలు అయిపోయాయి. ఇక రజిని మాటలు విన్న పలువురు ఫ్యాన్స్ ఆయన చెప్పిన దాంట్లో తప్పేముంది, వయసులో చిన్న వాళ్ళయినా పెద్దవాళ్ళైనా స్వామీజీ, యోగులు కనబడితే ఎవరైనా కాళ్ళు మొక్కుతారు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ చేసిన ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.ఇదిలా ఉంటే రజనీకాంత్ నటించిన 'జైలర్' ప్రపంచవ్యాప్తంగా భారీ కలెక్షన్స్ తో దూసుకుపోతోంది. దర్శకుడు నెల్సన్ సినిమాలో రజనీకాంత్ ని చూపించిన విధానం, అలాగే సూపర్ స్టార్ యాక్షన్,, స్టైల్ ఫ్యాన్స్ కి విపరీతంగా నచ్చేసింది. చాలాకాలం తర్వాత వింటేజ్ రజిని చూసి ఫాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. దీంతో జైలర్ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. కేవలం పది రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్ లో చేరి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. '2.ఓ', 'పొన్నియన్ సెల్వన్' సినిమాల తర్వాత రూ.500 కోట్లు కలెక్ట్ చేసిన మూడో తమిళ చిత్రంగా 'జైలర్' నిలిచింది.

## హెయిర్ క్లిప్ లో బంగారం

హైదరాబాద్, ఆగస్టు 22 :

ఈ మధ్య కాలంలో అక్రమంగా పరిమితికి మించి బంగారాన్ని తరలిస్తున్నారు స్మగ్లర్స్.. అధికారుల కళ్లు గప్పి తరలించాలని ఎన్నెన్నో కొత్త ప్రయోగాలు చేస్తున్నారు.. చివరికి చిన్న తప్పుతో సులువుగా దొరికిపోతున్నారు. తాజాగా మరో ఘటన వెలుగు చూసింది.. హెయిర్ క్లిప్ లలో తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు.. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టు లో 397 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. హెయిర్ క్లిప్ లలో, బ్యాంగిల్స్ లో కోటింగ్ వేసి తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు ఇవాళ సీజ్ చేశారు.. అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం విలువ సుమారుగా రూ.20 లక్షలకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు అధికారులు..గత ఏడాది లో కూడా భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.. గత ఏడాది ఆగస్టు 14న రూ. 13.63 లక్షల విలువైన బంగారాన్ని అధికారులు సీజ్ చేశారు. లో దుస్తుల్లో బంగారాన్ని తరలిస్తుండగా అధికారులు ప్రయాణీకుడిని అడ్డుకున్నారు. గత ఏడాది అక్టోబర్ 6 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఏడు కిలోల బంగారాన్ని అధికారులు సీజ్ చేశారు. దీని విలువల రూ. 3.5 కోట్లుగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు..అలాగే ఈ ఏడాది కూడా జూలై లో . 1.27 కోట్ల విలువైన 1.93 కిలోల బంగారాన్ని అధికారులు సీజ్ చేశారు. క్యాప్యూల్స్ రూపంలో బంగారాన్ని తీసుకు వచ్చిన ఇద్దరిని అధికారులు అరెస్ట్ చేశారు. అక్రమ తరలింపును అడ్డుకునేందుకు అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారు. అయితే అక్రమార్కులు కొత్త మార్గంలో ఈ బంగారాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఓ చీరకు బంగారాన్ని స్ప్రే చేసి తీసుకు వచ్చారు. ఇప్పుడు ఏకంగా జడ క్లిప్ లు, గాజులలో తరలించే ప్రయత్నం చేసి అడ్డంగా దొరికిపోయారు..



చెంగిచర్ల లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ హమాలీ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలకు హాజరైన BRS పార్టీ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీను, బీర్ల ఐలయ్య, కటార్ల భాస్కర్, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ లెక్క ఏంటీ.. దానికి లక్కేంటి

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 22:




కేసీఆర్ ఏం చేసినా ఓ లెక్కుంటుంది. ఆయనకు లక్కు కూడా ఉంటుంది అంటుంటారు అందరూ.. ఆయనకు లెక్కే కాదు.. లెక్కలేని తనం కూడా ఎక్కువే అంటారు కొందరు. ఎవరేమనుకున్నా.. కేసీఆర్ మాత్రం ఆయన అనుకున్నదే చేస్తారు. మరిప్పుడేం చేశారంటే.. ఎన్నికలకు మూడునెలల ముందుగానే అభ్యర్థులను ప్రకటించారు. అంతే కాదు అందరికీ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. అదేంటంటే.. ఈసారి ఆయన రెండు చోట్ల నుంచి పోటీ చేస్తున్నారు. యుద్ధంలో మొదటి అడుగుకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఫస్ట్ మూవర్స్ అడ్వాంటేజ్ అంటుంటారు దాన్ని. తెలంగాణ ఎన్నికల కురుక్షేత్రంలో మొదటి అడుగు వేసేశారు కేసీఆర్. 2018 ఎన్నికల స్ట్రాటజీనే యాజ్ ఇట్ ఈజ్ గా అమలు చేస్తున్నారు. అప్పుడు మొదటి విడత 105 స్థానాలకు టికెట్లు ఇస్తే.. ఈ సారి ఏకంగా 115 సీట్లు అనౌన్స్ చేశారు. కేసీఆర్ ముందు చెప్పినట్లుగా దాదాపుగా సిట్టింగులకే సీట్లు వచ్చాయి. 7 స్థానాల్లో మాత్రమే సిట్టింగులకు సీట్లు దక్కలేదు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వాళ్లలో ఒకరికి మినహా అందరికీ సీట్లు దక్కాయి. ముందుగానే అభ్యర్థులను ప్రకటించడం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. ఎందుకంటే కిందటి ఎన్నికల్లో కూడా ఆయన ఇలాగే చేశారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లోనూ అభ్యర్థులను ముందే ప్రకటిస్తామని చెప్పారు. దీని కంటే ఎక్కువ ఆశ్చర్యం కలిగించిన విషయం మాత్రం కేసీఆర్ ఎందుకు రెండు చోట్ల పోటీ చేస్తున్నారు అన్నదే. ఏడు సార్లు పోటీ చేసి ఆరు సార్లు గెలుపొందిన సిద్దిపేట్ సీటును వదిలి.. గడచిన రెండుసార్లుగా గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ సారి గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో పోటీ చేస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. కేసీఆర్ ఆలోచనలపై ప్రతిపక్షాలకు ముందే సమాచారం అందినట్లుంది. అందుకే రఘునందనరావు లాంటి బీజేపీ నేతలు కేసీఆర్‌కు ధైర్యం ఉంటే గజ్వేల్ లో మళ్లీ పోటీ చేయాలని సవాలు విసిరారు. తెలంగాణలో అత్యంత శక్తివంతమైన నేతగా.. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా పేరున్న కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవలేని పరిస్థితి ఉంటుందా.. ? కానీ బీజేపీ సవాళ్లు... దానిని బలపరుస్తూ కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేయడం అన్నది అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. దీనిపై కేసీఆర్ ఆన్సర్ ఇచ్చారు. కనీసం 105 మందిని గెలిపించే ఉద్దేశ్యంతోనే ఇంకో చోట పోటీ చేస్తున్నట్లు కేసీఆర్ చెప్పారు. దీనిపై చాలా కాలంగా వ్యూహం నడుస్తున్నట్లు ఉంది. కామారెడ్డి నుంచి పోటీ చేయాలన్న కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగానే అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తన స్థానంలో కేసీఆర్‌ను పోటీ చేయమని అడుగుతున్నారు .

కామారెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ స్థానం పరిధిలోకి వస్తుంది. కాంగ్రెస్ తరపున షబ్బీర్ అలీ వంటి బలమైన అభ్యర్థే ఉన్నారు. కిందటి పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ దెబ్బతింది. స్వయంగా కేసీఆర్ కుమార్తె కవిత ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం అక్కడ క్యాడర్ ను యాక్టివేట్ చేసి.. తన కుమార్తెను మళ్లీ నిజామాబాద్ బరిలోకి దింపి... అక్కడ గెలిపించిన గౌరవాన్ని పొందాలని కేసీఆర్ కోరుకుంటున్నట్లుగా అర్థం అవుతోంది. అందుకే ఈ దఫా లిస్టులో కవిత పేరు కనిపించలేదు. అంటే ఆమెను పార్లమెంట్‌కే పంపించే యోచనలో ఉన్నట్లుగా అనుకోవచ్చు. కానీ కేసీఆర్ లాంటి నేత... రెండు చోట్ల బరిలోకి దిగడం.. అది కూడా ధైర్యముంటే గజ్వేల్ లో గెలవాలని బీజేపీ నేతలు సవాలు చేసిన తరుణంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం.. ఎలాంటి ఫలితాన్నిస్తుందనే చూడాలి. యుద్ధంలో.. తాము గెలుస్తున్నామన్న నమ్మకాన్ని ఎదుటి వారిలో క్రియేట్ చేయడం.. యుద్ధతంత్రంగా పేర్కొంటారు. గజ్వేల్ లో మాత్రమే కాదు.. ఇంకో చోట కూడా గెలిచి చూపిస్తామనికేసీఆర్ ప్రతిపక్షాలకు సవాల్ విసురుతున్నారా అని కూడా చూసుకోవచ్చు. కానీ ఓటమి భయంతోనే కేసీఆర్ రెండో చోట పోటీకి వెళ్లారని రేపటి నుంచి కాంగ్రెస్, బీజేపీ ప్రచారం చేస్తాయి. గజ్వేల్‌ను ఆనుకుని ఉన్న దుబ్బాక ఉపఎన్నికలో బీజేపీ గెలిచింది.

సానుభూతి ఉన్నా.. కేసీఆర్ పక్క నియోజకవర్గం అయినా కూడా అక్కడ బీఆర్ఎస్‌కు గెలుపు సాధ్యపడలేదు. దీనిని బట్టే గజ్వేల్ ప్రాంతంలో కేసీఆర్‌పై వ్యతిరేకత ఉందని బీజేపీ ప్రచారం చేయడం మొదలుపెట్టింది. వాళ్ల ప్రచారానికి ఊతం ఇచ్చేలా ఆయన ఇప్పుడు ఇంకోచోట నుచి పోటీకి దిగారు. ఇది ఓటమి భయమా.. ఓటమిని ఛేధించే వ్యూహమా అన్నది తేలాల్సి ఉందిప్పుడు...ఇక కేసీఆర్ పోటీ సంగతి పక్కన పెడితే.. దాదాపుగా సిట్టింగులందరికీ టికెట్లు ఇవ్వడం సాహసమనే చెప్పాలి. చాలామంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందనే రిపోర్టులు ఉన్నాయి.

ఇక కాంగ్రెస్ నుంచి వచ్చిన 12 మందిలో 11మందికి.. టీడీపీ నుంచి వచ్చిన ఇద్దరికీ మళ్లీ టికెట్లు దక్కాయి. దీంతో అక్కడ టికెట్లపై ఆశలు పెట్టుకున్న స్థానిక నేతలు ఏం చేస్తారన్నది చూడాలి. తెలంగాణలో సీనియర్ నేత.. తెలుగుదేశం పార్టీలో ముఖ్యుడిగా ఉన్న ఒకప్పటి తన స్నేహితుడు తుమ్మల నాగేశ్వరరావుకు కేసీఆర్ టికెట్ నిరాకరించారు.

మరో ముఖ్యమైన నేత పట్నం మహేందర్ రెడ్డికీ టికెట్ దొరకలేదు. వీళ్లిద్దరూ ఏం చేస్తారో చూడాల్సి ఉంది. ఇక ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వామపక్షాల ప్రభావం ఉంటుంది. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో కమ్యునిస్టులతో చెలిమి చేసిన కేసీఆర్ ఈసారి వాళ్లకి చెయ్యిచ్చారు. లెఫ్ట్ తో పొత్తు ఉంటుందని అనుకున్నా.. అది జరగేది కాదని ఇవాళ తేలిపోయింది. అయితే అన్ని స్థానాలకూ కాండిడేట్లను ప్రకిటించినా ఎంఐఎంతో కలిసి పనిచేస్తామని కేసీఆర్ క్లియర్ గా ముందే ప్రకటించేశారు. సో గ్రౌండ్ క్లియర్ చేసి కేసీఆర్ పోరు సిద్ధమైపోయారు. మందుగానే ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకునేశారు. మరి కేసీఆర్ వ్యూహం ఫలిస్తుందా.. ఇది వర్కవుట్ అయితే సౌతిండియాలో వరుసగా రెండు సార్లు అధికారాన్ని నిలుపుకుని మూడుసార్లు ముఖ్యమంత్రి అయిన వ్యక్తిగా కేసీఆర్ రికార్డు సృష్టిస్తారు.

# అత్యాచార మహిళ గర్భం.. ప్రమాదకరం

జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 22



వివాహ వ్యవస్థలో ఓ మహిళ తల్లి కావడం అనేది అత్యంత సంతోషకరమైన విషయం. కానీ అత్యాచారం ద్వారా మహిళ గర్భం దాల్చడం కోలుకోలేని దెబ్బ" అని దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సామూహిక అత్యాచారానికి గురైన 25 ఏళ్ల మహిళ అబార్షన్ కు అనుమతినిస్తూ ఈ విధంగా వ్యాఖ్యానించింది. మహిళకు ఇష్టం లేకుండా బలవంతంగా గర్భం రావడం గాయం లాంటిదేనని, ఆ పరిస్థితి తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని సుప్రీంకోర్టు వెల్లడించింది. సామూహిక అత్యాచారానికి గురై గర్భం దాల్చిన మహిళ తన 27 వారాల గర్భాన్ని విచ్ఛిన్నం చేసుకునేందుకు కోర్టు అనుమతిని ఇచ్చింది. ఈ సందర్భంగా బాధిత మహిళ కేసులో గుజరాత్ హైకోర్టు వ్యవహరించిన తీరును సుప్రీంకోర్టు తప్పు పట్టింది. అత్యాచారానికి గురైన మహిళ గర్భస్రావం చేయించుకోవడానికి సంబంధించిన కేసు విచారణను గుజరాత్ హైకోర్టు వాయిదా వేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ కేసులో బాధిత మహిళ కు అబార్షన్ విషయంలో గుజరాత్ హైకోర్టు అనుమతి ఇవ్వకపోవడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. బాధిత మహిళ బాధను, మెడికల్ రిపోర్టును పరిగణంలోకి తీసుకొని ఆమె తన 27 వారాల గర్భాన్నితొలగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. ఆమె ఆసుపత్రిలో చేరాలని ఆదేశించింది. ఒకవేళ అబార్షన్ ప్రక్రియ సమయంలో పిండం సజీవంగా ఉంటే ఇంకుబేషన్లో పెట్టి సంరక్షించాలని సూచించింది. ఆ తర్వాత చట్టప్రకారం ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని వెల్లడించింది.

బాధిత మహిళ ఈ నెల 7న చేసిన వినతిపై హైకోర్టు ఇంకా ఆదేశాలు ఇవ్వలేదు. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు శనివారం ప్రత్యేక విచారణను నిర్వహించింది. బాధిత మహిళ 26 వారాల గర్భం ఉన్నప్పుడు హైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం 27 వారాల రెండు రోజుల గర్భం ఉందని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గర్భస్రావం చేయవచ్చని వైద్యులు నివేదిక ఇచ్చినా, దాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ప్రతి రోజూ విలువైనదని గుర్తించకపోవడం ఏమిటని ప్రశ్నించింది.పిటిషన్‌ను తిరస్కరించినట్టు పేర్కొన్నా.. ఆ ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో పెట్టకపోవడంపైనా స్పందించింది.

దీనిపై దర్యాప్తు జరపాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్‌ను ఆదేశించింది. ఏ కారణంతో కేసు విచారణను ఈ నెల 23కు వాయిదా వేశారని ప్రశ్నించింది. సోమవారం మొదటి కేసుకింద దీన్ని చేపట్టనున్నట్టు తెలిపింది.

మన వివాహ వ్యవస్థలో ఓ మహిళ తల్లి కావడం అనేది ఆ దంపతులకు కాదు... వారి కుటుంబ సభ్యులకు అత్యంత సంతోషకరమైన విషయం. కానీ పెళ్లికి సంబంధం లేకుండా, మహిళకు ఇష్టం లేకుండా గర్భం దాల్చడం అనేది ఆ మహిళా జీవితానికే హానికరం. ముఖ్యంగా అత్యాచారం కారణంగా గర్భం రావడం బాధిత మహిళలు తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది. ఇది ఆమె శరీరక మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఒక మహిళ లైంగిక దాడిని ఎదుర్కోవడమే అత్యంత బాధాకరమంటే... దాని ఫలితంగా ఆమె గర్భం దాల్చడం కోలుకోలేని గాయమే అవుతుంది" అని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసను వ్యాఖ్యానించింది.



## తొమ్మిదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

### మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

జయభేరి, హైదరాబాద్ :

సీఎం కేసీఆర్ ఆగ మేఘాల మీద 115 సీట్లకు అభ్యర్థులను ప్రకటించారు. దాని వల్ల ప్రజలకు ఎం ఒరిగిందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. ఇప్పటి నేతలంతా గతంలో పోటీ చేశారు. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అన్నారు. గతంలో పోటీ చేసిన వారు ఎవరెవరు ఎలాంటి వారని యావత్ రాష్ట్రం చూసింది. మైనంపల్లి హరీష్ రావు గురించి డబ్బా పెట్టి స్లిప్పర్ చెప్పులు అన్నారు. ఇప్పుడు వేల కోట్లు ఎలా వచ్చాయి? కేటీఆర్ అదంతా అబద్ధం అన్నట్టు వ్యవహరిస్తున్నారు. మైనంపల్లి హన్మంతరావు తిరుపతి వెంకటేశ్వరుని సాక్షిగా మాట్లాడారు. మైనంపల్లి దెబ్బ కేసీఆర్ కి రుచి చూపించాలి. ఆత్మగౌరవం, రోషం, పౌరుషం ఉండాలి. పట్నం మహేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్న పట్నం పౌరుషం చూపించాలి. కెసిఆర్ కి దిమ్మ తిరగాలని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రగతి భవన్ వచ్చినప్పుడు గేట్లు తెరుచుకోవు. అప్పుడు ఆత్మగౌరవం ఉండదా? గాంధీభవన్లో, ఢిల్లీ ఏఐసిసిలో కూడా టికెట్ల కోసం కొట్టుకుంటాం? మాకు ఆ ప్రజాస్వామ్యం ఉంది. కేసీఆర్ కుటుంబానికి, నెహ్రు కుటుంబానికి భూమికి ఆకాశానికి ఉన్నంత ఉంది. కేసీఆర్ గజ్వేల్ కామారెడ్డి నుండి పోటీ చేస్తున్నారంటే ఓటమిని అంగీకరించినట్టే. తెలంగాణలో అవినీతి, అరాచకం, భూకబ్జాలు పెట్రేగిపోతున్నాయి. అక్టోబర్ 16 మా మేనిఫెస్టో రిలీజ్ చేస్తామంటున్నారు. మేనిఫెస్టో అంటే భగవద్గీత బైబిల్, ఖురాన్ అన్నారు. మరి గత మేనిఫెస్టో ఎందుకు అమలు చేయలేదు. రాష్ట్ర ప్రజలకు ముందు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి. ధరణి, భూ మాఫియా పై సిబిఐ విచారణ చేపించగలరా? కేసీఆర్ కుటుంబం తెలంగాణ అమరవీరుల రక్తపు కూడు తింటున్నారు. ఉప ఎన్నికల్లో మీరు పెట్టిన ఖర్చు ప్రపంచంలో ఎవరు పెట్టలేదు. మీరు ఇందులో ఆదర్శమా? 26 న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వస్తున్నారు. ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ ఉంటది. 9 సంవత్సరాల్లో లక్ష రుణమాఫీ కి వడ్డీ లక్ష అయింది. మీరు వడ్డీ మాత్రమే మాఫీ చేశారు. మీరు ట్రైలర్ చూసారు. మీ 9 ఏళ్ళ సినిమా ఇప్పుడు ఎండ్ కావడానికి వచ్చింది. కారును గుద్దుడు గుద్దితే అప్పడం కావాలి. నేను కొల్లాపూర్ నుండి పోటీ చేయడానికి అప్లికేషన్ పెట్టుకుంటున్నానని వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అవసరమే. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు కాంగ్రెస్ పూర్తి చేసిందని అన్నారు.

# కిషన్ రెడ్డి వర్సెస్ కవిత

జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 22:




బంగారు కుటుంబం పార్లమెంట్‌లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్‌లో డ్రామా సృష్టించిందంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన ట్వీట్ పై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. మహిళల హక్కుల పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన ఆశ్చర్యకరంగా ఉందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని రెండుసార్లు హామీలు ఇచ్చిన బీజేపీ మహిళలను మోసం చేసిందని అన్నారు. పార్లమెంటులో భారీ మెజార్టీ ఉన్నప్పటికీ మహిళా బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని నిలదీశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ టికెట్ల పంపిణీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ వేదికగా ఫైర్ అయ్యారు.బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్లు రాని తమ అభ్యర్థులను వారి పార్టీలో చేర్చుకునేందుకు కిషన్ రెడ్డి ఉవ్విళ్లూరుతున్నారని ఆరోపించారు. దయచేసి మీ రాజకీయ అభద్రతాభావాలను మహిళల ప్రాతినిధ్యంతో ముడి పెట్టద్దని కోరారు. 14 లక్షల మంది మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే స్థానిక సంస్థల మాదిరిగానే రాజ్యాంగబద్ధమైన హక్కు లేకుండా జాతీయ, అసెంబ్లీ స్థాయిలో ఇది సాధ్యం కాదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నమ్ముతున్నారని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో సీట్లు పెంచి అందులో 1/3 వంతు మహిళా నేతలకు రిజర్వ్ చేయాలని సీఎం కేసీఆర్ ఫార్ములా ప్రతిపాదించారని ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు. 33 శాతం అంటే 3+3=6 (ఆరుగురికి టిక్కెట్లు) బీఆర్ఎస్ పార్టీ బీజేపీ లాగా జుమ్లాలను అమ్ముకోదని వివరించారు. మహిళా ప్రాతినిధ్యం విషయంలో మీ అభిప్రాయాన్ని వినాలనుకుంటున్నానని కిషన్ రెడ్డికి సూటిగా చెప్పారు. అలాగే టిక్కెట్ల పంపిణీ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ మరియు ఇతర పార్టీలు తెలంగాణ మహిళలకు ఎన్ని సీట్లు ఇస్తాయో చూడాలనుకుంటున్నానని వివరించారు. నిర్మాణ లోపాన్ని రాజకీయం చేయడం దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించే అన్ని రాజకీయ పార్టీల ఉద్దేశాన్ని మాత్రమే బహిర్గతం చేస్తుందని తెలిపారు. ఇది ఎన్నటికీ నెరవేరదని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా తన భారీ మెజార్టీ గురించి గొప్పగా చెప్పుకుంటున్న పార్టీ... మహిళలకు సమాన స్థానం కల్పించేందుకు ఏమాత్రం కృషి చేయదని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్అర్ కు శుభాకాంక్షలు

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఘనంగా స్వాగతించి, సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన బండారి లక్ష్మారెడ్డి చిలకనగర్ డివిజన్లో వార్డు కార్యాలయం లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి చిల్కానగర్ డివిజన్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని బానాసంచ పేల్చి ఆహ్వానం పలికి, నాయకులతో అందరితో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ బండారి లక్ష్మారెడ్డి ని ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని, ఉప్పల్ నియోజకవర్గంలో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ అడ్డా అని అందరం కలిసికట్టుగా కలిసి ఉప్పల్ నియోజక వర్గం లో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బిఎల్అర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని. పార్టీకి విధేయుడుగా పనిచేశానని అందుకే ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు నన్ను గుర్తించి అభ్యర్థిగా ప్రకటించారని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం లో అందరినీ కలుపుకుని పని చేస్తానని ఉప్పల్ బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం అని అన్నారు.

కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. అందరం కలిసి ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు.





**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

బిజెపి నుండి ముస్కు అశోక్, టిడిపి నుండి గుడ శ్రీశైలం, గోసిక శ్రీశైలం లు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఎల్అర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ తోపాటు డివిజన్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా నేతలు, ట్రేడ్ యూనియన్ నాయకులు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## రూ.19.72 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓ సీ లను అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**

ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన 39 మంది లబ్ధిదారులకు రూ.12 లక్షల 72 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శంబిపూర్ కార్యాలయంలో పంపిణీ చేశారు. అదే విధంగా ఐదుగురు పేదలు వైద్యం చేయించుకునేందుకు రూ.7 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎల్ ఓ సీ లను మంజూరు చేయించి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ... పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం సహాయం అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి హృదయ పూర్వక శుభాకాంక్షలు

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మేడ్చల్ నియోజకవర్గ ఎం ఎల్ ఏ అభ్యర్థిగా రెండవ సారి ప్రకటించినందుకు మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి, తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ... మేడ్చల్ నియోజకవర్గం ఎం ఎల్ ఏ అభ్యర్థిగా రెండవ సారి నియమితులైన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ... మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి అనునిత్యం, ప్రతి క్షణం మేడ్చల్ నియోజకవర్గ ప్రజానికానికి ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ పెంజర్ల స్వామి యాదవ్, తుడుం గణేష్, బత్తుల శివ కుమార్ యాదవ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, జంగా హరికృష్ణ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.5.00 లక్షలలోపు ఆదాయం ఉన్న దేవాలయాలు 23,600

- కోర్టు ఆదేశానుసారం అర్చకులకు/ఫౌండర్ ట్రస్టీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించేందుకు చర్యలు
- 37 ధరఖాస్తులు అందాయి, ధరఖాస్తు చేసుకోని దేవాలయాలు యదాతదంగా కొనసాగుతాయి
- హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా నిర్వహించేందుకు 7 గురుసభ్యులతో కమిటీ
- ఉపముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



**జయభేరి, అమరావతి, ఆగస్టు 22:**

రాష్ట్రంలో 23,600 దేవాలయాలు రూ.5.00 లక్షల లోపు ఆదాయం కలిగిఉన్నవాటిగా గుర్తించడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం వెలగపూడి ఆంధ్రప్రదేశ్ సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ప్రతి వారం మాదిరిగానే నేడు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యకలాపాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు రూ.5.00 లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాల నిర్వహణ బాధ్యతను ఫౌండర్ ట్రస్టీలకు / అర్చకులకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. రూ.5.00 లక్షల లోపు ఆదాయం ఉన్నట్లుగా గుర్తించిన మొత్తం 23,600 దేవాలయాలకు గాను ఇప్పటి వరకూ 37 దేవాలయాలకు సంబందించిన ధరఖాస్తులు మాత్రమే అందాయని ఆయన తెలిపారు. అయితే ధరఖాస్తు చేసుకోని దేవాలయాల నిర్వహణ ప్రస్తుతం ఏవిధంగా ఉందో అదే విధంగా కొనసాగుతుందని ఆయన స్పష్టంచేశారు. సనాతన హిందూ ధర్మం యొక్క ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్ని నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఈ నెల 6 న అన్నవరంలో ప్రారంభం అయిన ధర్మ ప్రచార కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. ఇప్పటికే నిర్ణయించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఈ నెల 14 న శ్రీకాళహస్తిలో నిర్వహించడం జరిగిందని, తదుపరి వరుసగా కాణిపాకం శ్రీ విఘ్నేశ్వర దేవాలయం, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయం, ద్వారకా తిరుమల, సింహాచలం తదితర దేవాలయాల పరిసర ప్రాంతాల్లో ఈ ఏడాది పాటు హిందూ ధర్మ ప్రచారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల నిర్వహణ వల్ల స్థానిక కళాకారులకు చేయూత లభిస్తున్నదన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ ధర్మ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తుంటే కొన్ని ప్రచార మాధ్యమాలు పనిగట్టుకుని నా పై వ్యక్తిగత దుష్ప్రచారం చేసే విధంగా ప్రవర్తించడం ఎంతో దురదృష్టకరమైన విషయమన్నారు. పట్టణాల్లో దేవాదాయ శాఖ సత్రాలు, మఠాలు, ఆలయాలకు సంబంధించి అన్యాక్రాతం అయిన వాణిజ్య స్థలాలు, ఇతర ఆస్తుల సమగ్ర వివరాలను సేకరించడం జరుగుచున్నదన్నారు. దేవాదాయ శాఖ కు చెందిన ఏ భూమి అయినా చట్టపరంగా స్వాధీనం చేసుకునేలా ఆర్డినెన్సు జారీచేయడం జరిగిందని, ఆ ఆర్డినెన్సు ప్రకారం అన్యాక్రాంతం అయిన వాటిని నిలువరించేందుకు, తిరిగి వాటిని స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అయితే పట్టణాల వారీగా దేవాలయాలు, మఠాలు, సత్రాల వారీగా ఉన్న ఆస్తుల వివరాల పై 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా దేవాదాయ శాఖకు సంబంధించి దాదాపు 4.60 లక్షల ఎకరాల భూమి, 1.65 కోట్ల గజాల వాణిజ్య స్థలం ఆక్రమణలో ఉన్నట్లు ఆయన తెలిపారు.



బాపట్ల శ్రీ చైతన్య కాలేజీ దగ్గర పార్కింగ్ ప్లేస్ లేకుండా బస్సులు రోడ్లపై ఆపి, చాలా ఇబ్బంది పెడుతున్నారు. కాలేజీ వదిలిపెట్టే టైములో రోడ్లపై పిల్లల తల్లిదండ్రులు వెయిట్ చేస్తూ ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ ఉన్నారు. రోజు రోజు ఇదే పరిస్థితి ఏర్పడుతుంది.

**జయభేరి, బాపట్ల :**



# మంత్రి మల్లా రెడ్డి ని ఆహ్వానించిన కార్పొరేటర్

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ 9వ డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కొరకు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి చామకూర మల్లా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న శాసనసభ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థిగా మరోసారి మల్లా రెడ్డి ని ప్రకటించిన సందర్భంగా వారికి కార్పొరేటర్ దంపతులు శుభాకాంక్షలు తెలియజేసారు. అయాప్ప దేవాలయం పరిధిలో 23.5లక్షల వ్యయంతో సిసి రోడ్డు శంకుస్థాపన. శ్రీనివాస నగర్ కాలని యందు 10లక్షల వ్యయంతో సిసి రోడ్డు & డ్రైనేజి శంకుస్థాపన. ఈ సందర్భంగా కాబోయే పలు అభివృద్ధి పనుల కొరకు మంత్రి కార్పొరేటర్ దంపతులకు నగర వాసులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర మేయర్ సామల బుచ్చి రెడ్డి, BRS సీనియర్ నాయకులు మొదుగు మోహన్ రెడ్డి, గుర్రాల వెంకటేష్, వలివేటి రాధాకృష్ణ, కోఆప్షన్ సభ్యులు అలీం, నగర వాసులు శ్రీను, త్రివిక్రం బాబు, అర్జున్ రావు, దోడ సంజీవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమేష్, అమరేందర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, బాలకృష్ణ, వినోద్, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత రావు, సుధాకర్, సమత, అనిత, రమ, సునిత, జయమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.





మేడ్చల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మా ప్రియతమ నాయకుడు మంత్రి చామకూర మల్లారెడ్డి ని ముఖ్యమంత్రి ప్రకటించిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ మేడ్చల్ మల్కాజ్గిరి & బారాస పార్టీ అధ్యక్షులు పీర్జాదిగూడ నగరపాలక సంస్థ దర్గా దయాకర్ రెడ్డి, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశ గోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు వీరమల్ల సత్యనారాయణ గౌడ్, 25వ డివిజన్ అధ్యక్షులు బొట్టు మంచి సునీల్. **- జయభేరి, మేడిపల్లి**



# బోగస్ ఓట్ల ఏరివేతతో పాటు నిజమైన ఓట్లు తొలగి పోకుండా చూడాలి

**జయభేరి, షాద్ నగర్ :**

బోగస్ ఓట్ల ఏరివేతతో పాటు నిజమైన ఓట్లు తొలగి పోకుండా చూడాల్సిన బాధ్యత బి ఎల్ ఓ లదే... ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లిమెంట్ ఇంచార్జ్ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటు అనేది వజ్రాయుధమని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. షాద్ నగర్ లోని వరలక్ష్మి కన్వెన్షన్ హాల్లో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, షాద్ నగర్ ఇంచార్జ్ వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశానికి మహబూబ్ నగర్ పార్లిమెంట్ అబ్జర్వర్ మోహన్ కుమార్ మంగళం, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో బోగస్ ఓట్ల నమోదు తో అధికార పార్టీ మరో మారు గెలిచేందుకు ప్రయత్నిస్తుందని ఇలాంటి బోగస్ ఓట్ల ఏరివేతతో పాటు నిజమైన ఓటర్ల ఓటు జాబితా నుంచి తొలగించకుండా చూడాల్సిన బాధ్యత బి.ఎల్.ఓ లదేనన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి, షాద్ నగర్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా తనను ప్రకటించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని ప్రగతి భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన BRS పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి సాయి జేన్ శేకర్, పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రి పోతుల ప్రభుదాస్, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, BRS సీనియర్ నాయకులు సాయి జేన్ శేకర్, ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. **- జయభేరి, ఉప్పల్**

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## పట్నం మహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్, ఆగస్టు 22:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార పార్టీ బీఆర్ఎస్ స్పీడును పెంచింది. బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన అనంతరం సీఎం కేసీఆర్ కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. టాప్ గేర్‌లో దూసుకెళ్తున్నారు. కేబినెట్‌లో పట్నం మహేందర్‌రెడ్డికి చోటు కల్పించాలని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. దీనికి ముహూర్తం సైతం ఖరారైంది. బుధవారం (ఆగస్టు 23) ఉదయం 11:30గంటలకు కేబినెట్ విస్తరణ జరగనుంది. 11.30 గంటలకు పట్నం మహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.. బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే, ఈటల రాజేందర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసిన తర్వాత చాలా కాలంగా ఆయన స్థానం ఖాళీగా ఉంది. ఇప్పటివరకు కేసీఆర్ భర్తీ చేయలేదు. ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఈటల స్థానాన్ని మహేందర్‌రెడ్డితో భర్తీ చేయనున్నారు. పలువురు పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ సీఎం కేసీఆర్.. కొంత కాలం నుంచి అసంతృప్తతో ఉన్న పట్నం వైపు మొగ్గుచూపారు.మంత్రి వర్గంలో 18 మందికి మాత్రమే ఛాన్స్ ఉంది. గతంలో 2014లో తెలంగాణ ప్రభుత్వ మొదటి క్యాబినెట్ లో రవాణా మంత్రిగా మహేందర్ రెడ్డి పనిచేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో.. ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎన్నికై బీఆర్ఎస్ లో చేరిన సబితారెడ్డి.. కేసీఆర్ క్యాబినెట్లో ఛాన్స్ దక్కించుకోవడంతో మహేందర్ రెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎన్నికల ముందు సడెన్‌గా పట్నంకు కేసీఆర్ క్యాబినెట్ లో ఛాన్స్ ఇచ్చి సర్‌ప్రైజ్ చేశారు.

## గ్రేటర్ లో బలమైన అభ్యర్థుల కోసం యత్నాలు

**హైదరాబాద్, ఆగస్టు 22 :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో.. గులాబీ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒకటికి రెండు సార్లు నియోజకవర్గాల వారీగా పరిస్థితులను పరిశీలించి అభ్యర్థులను ప్రకటించారు. 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్.. మరో నాలుగు స్థానాల్లో త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అంతటా బాగున్నప్పటికీ.. కొన్ని చోట్ల బుజ్జగింపులు తప్పడం లేదు. మరికొన్ని చోట్ల అసంతృప్తులు, పార్టీ మార్పు లాంటి వార్తలు వెలువడుతున్నాయి. అయితే, సరిగ్గా టికెట్ల ప్రకటనకు ముందు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేసిన వ్యాఖ్యలు.. గ్రేటర్‌లో గందరగోళానికి గురిచేశాయి. అంతా బాగుందనుకున్న తరుణంలో మైనంపల్లి హన్మంతరావు.. తనకు, తన కుమారుడికి సీట్లు ఇవ్వాలని.. లేకపోతే.. ఇండిపెండెంట్‌గానైనా బరిలో దిగుతామంటూ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. మంత్రి హరీష్‌రావుపై చేసిన వ్యాఖ్యలు సైతం పార్టీలో ఆగ్రహానికి కారణమయ్యాయి. మైనంపల్లి వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కూడా ఫైర్ అయ్యారు. అయితే.. మైనంపల్లి వ్యాఖ్యల అనంతరం.. గ్రేటర్‌లో కేసీఆర్ వ్యూహం మారుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. మంత్రి హరీష్ రావుపై మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి వాఖ్యల తరువాత BRS యాక్షన్ ఏంటి?.. పార్టీ ఏ విధంగా స్పందిస్తుంది.. అనే ఊహాగానాల మధ్య హైదరాబాద్ పరిధిలోని సీట్ల విషయంలో కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. మల్కాజ్‌గిరి సీటు విషయంలో కేసీఆర్.. మరోసారి నిర్ణయం తీసుకోనున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఒకవేళ మైనంపల్లిపై అధికార పార్టీ బీఆర్ఎస్.. వేటు వేస్తే అక్కడ ఛాన్స్ ఎవరికి..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మైనంపల్లిని తప్పిస్తే మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిని బరిలో దింపే యోచనలో BRS హైకమాండ్ ఉన్నట్టు సమాచారం. 2019లో మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేసిన రాజశేఖర్ రెడ్డి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఒకవేళ సీఎం కేసీఆర్.. ఈ సీటు విషయంలో మరో నిర్ణయం తీసుకుంటే.. ఆయన పేరే ప్రధానంగా తెరపైకి వచ్చే అవకాశముందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలాఉంటే.. నాంపల్లి, గోషామహల్ సీట్లలో అభ్యర్థుల పెండింగ్ కూడా హాట్ టాపిక్‌గా మారింది. ప్రతీసారి నాంపల్లిలో అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ .. ఈసారి మిత్రపక్షం ఎంఐఎం కోసమే పెండింగ్ పెట్టిందనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఇప్పటికే నగర మంత్రులు ప్రకటనలు చేయడంతో.. ఏం జరుగుతుందోనన్న ఆసక్తి నెలకొంది. రాజాసింగ్ వైపు బీఆర్ఎస్ చూస్తుందా అనే వార్తలు కూడా జోరందుకున్నాయి. రాజాసింగ్ కోసమే ఆ స్థానం హోల్డ్‌లో పెట్టారన్న టాక్ కూడా వినిపిస్తోంది. ఇలాంటి చర్చల మధ్య గ్రేటర్‌లో కేసీఆర్ వ్యూహం ఎలా ఉండబోతుందనేది వేచి చూడాల్సిందే..

## యాసంగి ధాన్యానికి గ్లోబల్ టెండర్లు

**హైదరాబాద్, ఆగస్టు 22:**

యాసంగిలో సేకరించిన ధాన్యం అమ్మకానికి తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ టెండర్లను పిలిచింది. ఆసక్తి ఉన్న సంస్థలు ఇవాళ్టి(22 వ తేదీ) నుంచి 15 రోజుల పాటు టెండర్లు దాఖలు చేయవచ్చు. సెప్టెంబర్ ఐదోవ తేదీ మూడు గంటలకు టెండర్లను తెరవనున్నారు.యాసంగిలో సేకరించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ టెండర్ విధానాన్ని అనుసరిస్తోంది. ఇలాంటి విధానంలో ధాన్యాన్ని అమ్మబోతున్నామని అసెంబ్లీలోనే సీఎం కేసీఆర్ ప్రకటించారు. తర్వాత పౌరసరఫరాల శాఖ, ఆర్థిక అనుమతితో ఫైల్ సిద్ధం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సంతకం చేశారు. ముందుగా 25 లక్షల టన్నుల ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఈ గ్లోబల్ టెండర్లను పిలుస్తున్నారు. దీనికి సంబంధించిన వేలం ప్రక్రియ నోటిఫికేషన్‌ను పౌరసరఫరాల సంస్థ జారీ చేసింది. 15 రోజుల పాటు జరిగే టెండర్ల ప్రక్రియలో రైస్ మిల్లర్లతోపాటు ఎవరైనా పాల్గొనే ఛాన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద 22 వేల కోట్ల విలువైన ధాన్యం ఉన్నాయి. వీటిని ఖాళీ చేస్తే కానీ వచ్చే భవిష్యత్‌లో రాబోయే పంటను కొనే పరిస్థితి లేదు. అందుకే ఈ విధానంలో అమ్మకాలు చేపట్టబోతున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం నిరాకరించిందని అందుకే గ్లోబల్ టెండర్లు పిలుస్తున్నట్టు పేర్కొన్నారు. దేశంలో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో ఈ గ్లోబల్ టెండర్ విధానం అమల్లో ఉంది. అక్కడ మూడేళ్ల నుంచి ఈ విధానంలో అమ్మకాలు చేపడుతున్నారు. ఇప్పుడు తెలంగాణలో తొలిసారిగా అమల్లోకి తీసుకొస్తున్నారు. ఇది విజయవంతమైతే భవిష్యత్తులో కూడా ఇదే తరహా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు.

# అడవి బిడ్డలకు పెద్దన్న
## కళ్లెం శ్రీనివాస్ రెడ్డి







**వారంతా అడవి బిడ్డలు.. బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండే గిరిపుత్రులు, టెక్నాలజీ ఏంటో తెలియని అమాయక ఆదివాసీలు. చిన్న పూరిగుడెసిలో ఉంటూ అడవిలో దొరికే వాటితో జీవనం కొనసాగిస్తుంటారు. ఒక్క మాటలో అవన్నీ ఎవరికి తెలియని చెంచు పెంటలు. ఏ నాయకుడు కూడా అక్కడికి వెళ్లంది లేదు. ఏ అధికారి వారి బాధలను విన్నది లేదు. ఈ ఇలాంటి దయనీయ ద్రుశ్యాలు విద్యుత్ ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డిని కదిలించాయి. వేతనంలో కొంత డబ్బును ఆదా చేస్తూ గిరిజనులకు కావాల్సిన వసతులను సమకూరుస్తున్నాడు కళ్లెం శ్రీనివాస్.**

చాలామందికి శ్రీశైలం అనగానే అందమైన ద్రుశ్యాలు, వివిధ అటవీ జంతువులు, పచ్చదనం పరుచుకునే ప్రక్రుతి అందాలు గుర్తుకు రావడం కామన్. కానీ శ్రీనివాస్ రెడ్డికి మాత్రం వాటితో పాటు ప్రపంచానికి దూరంగా ఉన్నా గిరిపుత్రులు గుర్తుకువస్తారు. వాళ్ల కోసం ఏదైనా చేయాలని భావించి వెంటనే అడవిలో ఒకరోజు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ట్రాన్స్ కో సహాయ గణంకాధిరిగా పనిచేస్తూ తన సాలరీ నుంచి ప్రతి నెల 20 శాతం సేవా కార్యక్రమానికి ఖర్చు చేస్తున్నాడు.

**అడవి బిడ్డల కోసం..**

స్వతహాగా సోషల్ వర్కర్ అయిన శ్రీనివాస్ రెడ్డి ఎంతోమందికి సాయం చేశాడు. ఓసారి శ్రీశైలం నల్లమల అటవీ ప్రాంతాలను సందర్శించినప్పుడు గిరిజనుల బాధలను చూసి చలించిపోయాడు. తన సేవలు కేవలం పట్టణాలకే పరిమితం కాకూడదని నిర్ణయించుకున్నాడు. వెంటనే అడవిలో ఒకరోజు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాంలో ఉంటున్న చెంచు గ్రామాలకు వెళ్లి అక్కడ పేదలకు వంట, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, ఇంటి సామాగ్రితో పాటు పిల్లలకు ఆటబొమ్మలను అందిస్తున్నాడు. శ్రీనివాస్ రెడ్డి సేవా కార్యక్రమాలు తెలిసి ఇతర ఎన్జీవో సంస్థలు, తోటి ఉద్యోగులు ఆయనకు సహకారం అందిస్తున్నారు. వారిందరి సహకారంతో ఆమ్రబాద్, మల్లాపూర్, పుల్లాయిపల్లి, రామ్ కుమార్, చెంచుపెంట లాంటి 80 కుటుంబాలకు కావాల్సినవి అందించారు. శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాలు అక్కడి పోలీసులను కూడా కదిలించాయి.

**- బాలు జాజాల**







### నిరుపేదలకు కంటి వెలుగు

తెలంగాణలోని చాలా మారుమూల గ్రామాల్లో ఉండే పేదలు రోగమొచ్చినా ఏవిధంగా వైద్య సాయం పొందాలో తెలియదు. ఇక కంటి సమస్యలు వస్తే తమను తాము తిట్టుకుంటూ అలాగే జీవితాలు వెళ్లదీస్తుంటారు. అలాంటి వారిని చూసి చలించిపోయాడు. లయన్స్ క్లబ్ మెంబర్ కావడంతో శ్రీనివాస్ రెడ్డి పలు జిల్లాల్లో క్యాంపులు నిర్వహిస్తున్నాడు. ఆ క్యాంపుల ద్వారా కంటి చూపు సమస్య ఉన్న వాళ్లను గురించి ఆస్పత్రులకు తరలిస్తుంటాడు. వారికి కావాల్సిన వైద్య సాయం చేస్తుంటాడు. ఇప్పటి వరకు 1600 మందికి ఆయన ఉచితంగా కంటి పరీక్షలు జరిగే లా చర్యలు తీసుకున్నాడు.

### సేవా చేయడం ఇష్టం : కళ్లెం శ్రీనివాస్ రెడ్డి

ఒకొక్కరికి ఒక్కో ఇష్టం ఉంటుంది. ఒకరికి ఆటలంటే ఇష్టం, ఇంకొకరికి పాటలు అంటే ఇష్టం, మరికొరికి సినిమాలు అంటే ఇష్టం. నాకు మాత్రం సోషల్ సర్వీస్ చేయడం చాలా ఇష్టం. ఏమాత్రం సమయం దొరికినా సేవా కార్యక్రమాలకే సమయం కేటాయిస్తుంటా. ఇక ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తా.

# క్యూట్ ఫోటోతో చిరంజీవి విషెస్

**హైదరాబాద్, ఆగస్టు 22 :**

మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా సోషల్ మీడియాలో #Happy Birthday Chiranjeevi అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండవ్వుతోంది. ఆయన అభిమానులు చిరుకి బర్త్ డే విషెస్ చెప్పడంలో బిజీగా ఉన్నారు. తాజాగా చిరు తనయుడు రామ్ చరణ్ కూడా ఒక క్యూట్ ఫోటోతో తన తండ్రికి బర్త్ డే విషెస్ తెలిపాడు.68వ పుట్టినరోజు సెలబ్రేట్ చేసుకుంటున్న సందర్భంగా చిరు.. తన తనయుడు రామ్ చరణ్ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పాటు ఒక క్యూట్ ఫోటోను కూడా షర్ చేశాడు రామ్ చరణ్. 'మన చిరుత (చిరంజీవి తాత)కు పుట్టిన రోజు శుభాకాంక్షలు. మా తరపు నుంచి, కొణిదెల ఫ్యామిలీ నుంచి అందులోని చిన్న వ్యక్తి నుంచి మీకు ఎంతో ప్రేమను అందిస్తున్నాం' అంటూ చిరంజీవిని ఈ బర్త్ డే పోస్టులో ట్యాగ్ చేశాడు రామ్ చరణ్. దీంతో పాటు చిరు.. తన మనవరాలు క్లిన్ కారాను ఎత్తుకున్న ఫోటోను కూడా షేర్ చేశాడు. ఈ ఫోటోలో క్లిన్ కారా మోహం కనిపించకుండా ఫేస్‌పై ఎమోజీ పెట్టాడు.చిరంజీవి బర్త్ డే స్పెషల్‌గా Mega156 & Mega157 సినిమాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. చిరంజీవి తన కుమార్తె సుష్మిత కొణిదెల నిర్మాణంలో ఓ సినిమా చేయనున్నట్లు చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. కళ్యాణ్ కృష్ణ కురసాల దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుందని టాక్ నడిచింది. ఈ నేపథ్యంలో తాజాగా మెగాస్టార్ 156వ చిత్రాన్ని అఫిషియల్ గా అనౌన్స్ చేసారు. గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో Mega156 మూవీ ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేశారు.''4 దశాబ్దాలుగా వెండితెరను శాసించిన లెగసీ! భావోద్వేగాలను రేకెత్తించే వ్యక్తిత్వం! ఆఫ్ స్క్రీన్ లోనూ సెలబ్రేట్ చేసుకునే వ్యక్తి.. 155 చిత్రాల తర్వాత, ఇప్పుడు #MEGA156 సినిమా ఒక మెగా రాకింగ్ ఎంటర్టైనర్ అవుతుంది'' అని మేకర్స్ ట్వీట్ చేసారు. ''ప్రేక్షకులను అలరించే, తరతరాలకు స్ఫూర్తినిచ్చే ప్రయాణం.. ఆన్ స్క్రీన్ బ్రిలియెన్స్ కి, ఆఫ్ స్క్రీన్ మాగ్నానిమిటీకి నిర్వచనంగా నిలిచిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు'' అని పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో 157వ చిత్రంగా తెరకెక్కుతున్న సినిమా గురించి తాజాగా అప్డేట్ బయటికొచ్చింది. యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీ కాన్సెప్ట్ పోస్టర్ ముందుగా విడుదలయ్యి.. మరో అప్డేట్ గురించి సమాచారం ఉంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే చిరు నెక్స్‌ట్ మూవీ సోషియో ఫ్యాంటసీ జోనర్‌కు సంబంధించిందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానానే నిజమని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. 'బింబిసార' అనే మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న వశిష్ట.. రెండో సినిమాకే చిరంజీవిని డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేశాడు.



**చిరంజీవి లెజెండ్**

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'ఖుషీ'.. ఈ సినిమా లో విజయ్ దేవరకొండ సరసన స్టార్ హీరోయిన్ సమంత హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హీరో విజయ్ దేవరకొండ చెన్నై వెళ్లారు. విజయ్ మాట్లాడుతూ.. చిరంజీవి అంటే నాకు చాలా ఇష్టం. అలాగే అయనంటే ఎంతో గౌరవం. ఆయన సంక్రాంతికి బాక్స్ ఆఫీస్ దగ్గర 'వాల్తేరు వీరయ్య' లాంటి పెద్ద బ్లాక్ బస్టర్ ను ఇచ్చారు. ఆయన ఒక ఎవరెస్టు. తెలుగు ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. ఆయన నటించిన భోళా శంకర్ ఫ్లాప్ కావడంతో కొంతమంది ఆయనపై చేస్తున్న కామెంట్స్ చూస్తుంటే నాకు బాధేస్తుంది. కనీసం గౌరవం కూడా లేకుండా మాట్లాడం అస్సలు కరక్ట్ కాదు. చిరంజీవి, రజినీకాంత్ వంటి వారికీ ఇలాంటి అపజయాలు వరసగా ఆరేడు వచ్చినా కూడా వాళ్ళు మళ్ళీ బాక్స్ ఆఫీస్ దగ్గర తమ విశ్వరూపం చూపిస్తారని విజయ్ చెప్పాడు. వాళ్ళకి విజయాలు అపజయాలు కొత్తేమి కాదు.. రజినీకాంత్ కి వరసగా ఆరు ఫ్లాప్ లు వచ్చాయి. రీసెంట్ గా అయన నటించిన 'జైలర్' అనే సినిమా ఈరోజు బాక్స్ ఆఫీస్ దగ్గర దాదాపు రూ.500 కోట్లు కలెక్ట్ చేసి ఇంకా సక్సెస్ ఫుల్ గా కొనసాగుతుంది., అందుకని వారు జయాపజయాల గురించి పట్టించుకోరని విజయ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు బాగా వైరల్ అవుతున్నాయి.



**ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ శాసనసభ్యుల జాబితా విడుదల చేసిన సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం B R S పార్టీ MLA అభ్యర్థిగా చమకూర మల్లారెడ్డి పేరును ప్రకటించిన నేపథ్యంలో వారి నివాసంలో పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు BRS నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.**

**- జయభేరి, మేడిపల్లి**



జయభేరి

# సినిమా

టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ భగవంత్ కేసరి. అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ నుండి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ టీజర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై భారీ అంచనాలు ఏర్పరిచాయి. యువ నటి శ్రీలీల కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీ నుండి ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై ప్రస్తుతం టాలీవుడ్ లో ఒక ఇంట్రెస్టింగ్ బజ్ వైరల్ అవుతోంది. దాని ప్రకారం ఈ మూవీలో గణేష్ ఉత్సవాల నేపథ్యంలో సాగే ఫస్ట్ సాంగ్ ని ఆగష్టు 31న లేదా సెప్టెంబర్ 1న విడుదల చేసేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. అలానే భగవంత్ కేసరి మూవీలో మొత్తం నాలుగు సాంగ్స్ ఉండగా వాటితో పాటు బీజీఎమ్ ని కూడా మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అదరగొట్టి నట్లు టాక్. కాగా అతి త్వరలో ఫస్ట్ సాంగ్ రిలీజ్ పై మేకర్స్ నుండి అఫీషియల్ గా అనౌన్స్ మెంట్ రానుంది. ఇక భగవంత్ కేసరి మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి అక్టోబర్ 19న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నారు.






# మిస్టీరియస్ థ్రిల్లర్ శివోహం


రాక్షసుడు వంటి క్రైమ్ థ్రిల్లర్‌తో బ్లాక్ బస్టర్ సాధించిన దర్శకుడు రమేష్ వర్మ పెన్మత్స. ఎప్పటికప్పుడు విలక్షణమైన సినిమాలను తెరకెక్కిస్తూ దర్శకుడిగా తనదైన ప్రత్యేకతను ఆయన సొంతం చేసుకున్నారు. ఈయన దర్శకత్వంలో రూపొందుతున్న నెక్ట్స్ మూవీ 'శివోహం'తో ప్రేక్షకులను ఆశ్చర్యపరచటానికి సిద్ధమవుతున్నారు. భారీ బడ్జెట్ తో ఈ సినిమాను తెరకెక్కించటానికి స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. దానికి సంబంధించిన వివరాలను మంగళవారం చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ప్రముఖ నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై డిఫరెంట్ పాయింట్ తో ఈ సినిమా రూపొందుతుంది.

'మిస్టీరియస్ సాగా గురించి మీకు తెలియజేస్తున్నాం. ఎవరికీ అంతుచిక్కని నిధి, ఓ డెవిల్‌కి మధ్య నడిచే యుద్ధం' అని మేకర్స్ ప్రకటించటమే కాకుండా అందరిలోనూ క్యూరియాసిటీని కలిగించే పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'శివోహం' పోస్టర్‌ను గమనిస్తే గుడి ద్వారం మూసి వేయడింది. దాని ముందు ఓ త్రిశూలం కనిపిస్తోంది. అలాగే పూజా సామాగ్రి అంతా కూడా ఉంది. ఇది ఆడియెన్స్‌లో తెలియని ఓ ఆసక్తిని కలిగిస్తోంది. కచ్చితంగా ఎవరికీ తెలియని రహస్యమేదో ఉందనే ఆలోచన కలుగుతుంది.

డైరెక్టర్ రమేష్ వర్మ పెన్మత్సగారు దక్షిణాది అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన స్టూడియోగ్రీన్ వంటి ప్రొడక్షన్ హౌస్‌తో కలిసి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. స్టార్స్ హీరోలతో భారీ బడ్జెట్, మంచి క్వాలిటీ మూవీస్‌ను చేయటంలో స్టూడియో గ్రీన్ ఎప్పుడూ ముందుంటుంది. ఇప్పుడు ఇదే సంస్థ నుంచి ఓ మిస్టీరియస్ థ్రిల్లర్ రూపొందుతుండటం అందరిలోనూ ఎగ్జయిట్‌మెంట్‌ను పెంచుతోంది. కె.ఇ.జ్ఞానవేల్ రాజా సమర్పణలో సంతోష్ డెటాకె సినిమాటోగ్రఫీ అందిస్తోన్న 'శివోహం' చిత్రానికి సంబంధించి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ తెలియజేశారు.

# మెగాస్టార్.. మెగా156

## Happy Birthday Chiranjeevi




మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజుని పురస్కరించుకుని స్వచ్ఛంద సేవా, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు చేస్తూ మెగా బర్త్ డేని జరుపుకునే అభిమానులకు ఇది ఒక పండగ లాంటి రోజు. మెగా అభిమానులను మరింత ఆనందపరిచే విధంగా, మెగాస్టార్ చిరంజీవి తదుపరి చిత్రం మెగా156 ఈరోజు అనౌన్స్ చేశారు. మెగా156 చిత్రాన్ని చిరంజీవి ఖైదీ నంబర్ 150వ చిత్రం నుండి స్టైలిస్ట్‌గా వ్యవహరిస్తున్న సుస్మిత కొణిదెల భారీ స్థాయిలో నిర్మించనున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మెగా156 రూపొంద నుంది. త్వరలోనే చిత్ర దర్శకుడిని అనౌన్స్ చేస్తారు. 'నాలుగు దశాబ్దాలుగా వెండితెరను ఏలుతున్న లెగసీ. భావోద్వేగాలను కలిగించే అపారమైన వ్యక్తిత్వం. తెరపైన, బయట పండగ లాంటి వ్యక్తి. 155 చిత్రాల తర్వాత, ఇప్పుడు #MEGA156 మెగారాకింగ్ ఎంటర్టైనర్ అవుతుంది. చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు" అని ప్రొడక్షన్ హౌస్ ట్వీట్ చేసింది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తారు. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి

# జవాన్ లో యాక్షన్ సీక్వెన్సులు

## జవాన్ కోసం వర్క్ చేసిన పవర్ హౌసెస్ లాంటి 6 గురు యాకన్ డైరెక్టర్స్



కింగ్ ఖాన్ షారూఖ్ ఖాన్ లేటెస్ట్ యాక్షన్ మూవీ 'జవాన్'. ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఆతృతగా సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానుంది. స్పైరో రజటోస్, యాన్నిక్ బెన్, క్రెయిన్ మ్యాక్రే, కెచా ఖంఫ్కాడె, సునీల్ రోడ్రిగ్స్, అనల్ అరసు వంటి యాకన్ కొరియోగ్రాఫర్స్ 'జవాన్' సినిమాకు ఫైట్స్ డిజైన్ చేయటం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. పైన పేర్కొన్న యాక్షన్ కొరియోగ్రాఫర్స్ ప్రపంచంలో ప్రేక్షకుల మన్ననలు పొందిన చిత్రాలకు వర్క్ చేశారు. జవాన్ లో భారీ యాకన్ సన్నివేశాలున్నాయి. ఇవన్నీ కథలో భాగంగా ఉంటూనే ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించనున్నాయి. సాధారణంగా ఒకరు యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేస్తేనే ఆశ్చర్యపోతుంటాం. అలాంటిది ఏకంగా 6గురు అత్యుత్తమ యాక్షన్ మాస్టర్స్ ఈ సినిమాకు వర్క్ చేశారు. ఇంటర్నేషనల్ యాక్షన్ వరల్డ్ లో స్పైరో రజటోస్, యాన్నిక్ బెన్, క్రెయిన్ మ్యాక్రే, కెచా ఖంఫ్కాడె, సునీల్ రోడ్రిగ్స్, అనల్ అరసు వంటి వారికి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. అందువల్లనే జవాన్ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను అబ్బుపరుస్తున్నాయి. ది ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, కెప్టెన్ అమెరికా, టీనేజ్ మ్యూటెంట్ నింజా టర్టల్స్ వంటి సినిమాలకు భారీ ఫైట్స్ ను డిజైన్ చేశారు స్పైరో రజటోస్. ఆయన ఇంతకు ముందు షారూఖ్ ఖాన్ రా వన్ సినిమాకు కూడా వర్క్ చేశారు. ఆ సినిమా వి.ఎఫ్.ఎక్స్ వర్క్, యాక్షన్ సన్నివేశాలను అందరూ అప్రిషియేట్ చేసిన సంగతి తెలిసిందే. యాన్నిక్ బెన్ విషయానికి వస్తే ఆయన పార్క్ అవర్ ట్యూటర్ వంటి హాలీవుడ్ మూవీకి యాక్షన్ కొరియోగ్రఫీ అందించారు. అలాగే ట్రాన్స్ పోర్టర్ 3, డంక్రిక్, ఇన్ సెప్షన్ వంటి హాలీవుడ్ సినిమాలతో పాటు రాయీస్, టైగర్ జిందా హై, అత్తారింటికి దారేది, నేనొక్కడినే వంటి సినిమాలకు ఆయన వర్క్ చేశారు. క్రెయిక్ మాక్రే విషయానికి వస్తే ఆయన మ్యాడ్ మ్యాక్స్:ఫ్యూరీ రోడ్, అవెంజర్స్, ఏజ్ ఆఫ్ ఉల్ట్రాన్ వంటి సినిమాలలోని యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేసి మెప్పించారు. ఇక మన సినిమాలలో వార్ సినిమాకు ఈయన కంపోజ్ చేసిన ఫైట్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన సంగతి తెలిసిందే. కెచా ఖంఫాడీ ఇంగ్లీష్ స్టంట్ డైరెక్టర్ ఈయన హాలీవుడ్ సినిమాలతో పాటు కన్నడ, మలయాళ, హిందీ, తమిళ, తెలుఉ చిత్రాలకు కూడా వర్క్ చేశారు. తుపాకీ, బాహుబలి 2, భాగి 2 వంటి సినిమాలకు వర్క్ చేశారు. బాహుబలి ది కన్ క్లూజన్ సినిమాలో ఈయన కంపోజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలకు నేషనల్ అవార్డ్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. సునీల్ రోడ్రిగ్స్ షేర్షా, సూర్యవంశీ, పఠాన్ వంటి సినిమాకు వావ్ అనిపించేలా యాక్షన్స్ ను డిజైన్ చేశారు.

అనల్ అరసు కంపోజ్ చేసే యాక్షన్ సన్నివేశాల గురించి మన ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సుల్తాన్, ఖైది, కిక్ వంటి పలు తెలుగు, తమిళ, మలయాళ, హిందీ సినిమాలకు ఆయన ఫైట్స్ కంపోజ్ చేశారు. 'షారూఖ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న 'జవాన్' చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాత. సెప్టెంబర్ 7న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అవుతుంది.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com